# సత్యవాక్కు

[redacted]

సంపుటి - 41 మార్చి - 2020 సంచిక - 8

[redacted]

## క్రైస్తవ మాసపత్రిక

[redacted]

సంవత్సర సభ్యత్వము రూ॥ 50/-

# సత్యవాణి స్కూల్ ఆఫ్ ప్రీచింగ్

**7-9-35, సాంబమూర్తి వీధి, కాకినాడ - 533 004**

సత్యవాణి క్రీస్తు సంఘము ఆసక్తి గల యువకులకు ఆరు వారముల మట్టుకు బైబిలు శిక్షణ ఉచితముగా ఇచ్చుటకు నిర్ణయించిరి. దీనిలో ప్రవేశము ఉచితము. శిక్షణ కాలములో భోజనం, వసతి ఉచితము, బోధన కూడ ఉచితము. ఆరు వారముల తదుపరి స్టయిఫండు ఇయ్యబడును. ప్రవేశము కొరకు ఎవరైనా అప్లికేషన్ పెట్టుకొనవచ్చును. వివరములకు డైరక్టర్ రోనీగూటం గారిని సంప్రదించండి.

రోనీ గూటం
డైరక్టర్
98489 98547
0884-2363722

# సత్యవాక్కు

పోస్టు బాక్స్ - 80, కాకినాడ

ఆంధ్రప్రదేశ్ - 533 001

ఫోన్ : 0884-2363722, సెల్ : 98489 98547

ఎడిటర్ : జాషువా గూటం

క్రొత్త నిబంధన క్రైస్తవ పునరుద్ధరణ కొరకు

సంపుటి - 41 మార్చి - 2020 సంచిక -8


## యేసుక్రీస్తు యొక్క దైవత్వము -2
## (The Deity of Jesus Christ )

గత మా పాఠములో యేసుక్రీస్తు ఆది నుండియు దేవుడై యుండెననియు, ఆయన వాక్యమైన దేవుడనియు, ఈ లోకానికి శరీరమును ధరించి వచ్చిన దేవుడనియు గమనించితిమి, అంతే గాకుండ ఆయన శరీరధారియై యున్నపుడు దేవుని యొక్క సర్వ పరిపూర్ణత ఆయనలో యుండెననియు, అదృశ్య దేవుని యొక్క స్వరూపియై యుండెననియు గమనించితిమి. ఈ రోజుకూడ యేసు యొక్క దైవత్వాన్ని మరికొంత తెలిసికొందము.

యోహాను 10:35లో 'దేవుని కుమారుడు' అనుపదము ఆయనకు వర్తించుచున్నట్లు యేసు చెప్పెను. "నేను దేవుని కుమారుడను అని చెప్పినందుకు, తండ్రి ప్రతిష్టచేసి యీ లోకములోనికి పంపినవానితో, నీవు దేవదూషణ చేయుచున్నావని చెప్పుదురా?" అని పలికెను. యేసుక్రీస్తు దేవుని కుమారుడని యితరులు ఆయనను గూర్చి ఒప్పుకొనిరి లేదా సాక్ష్యమిచ్చిరి. అది యధార్థమేనని ఆయన అంగీకరించెను. నరిగదా ఆయన దేవుని కుమారుడనని తననుగూర్చి తాను ఆరోపించుకొనెను. 'దేవుని కుమారుడు'

అను పదము వివిధ సందర్భముల లోను, వివిధ భావములతోను మనకు బైబిలు నందు కనబడును గాని కొన్ని ప్రత్యేక వచనములలో క్రీస్తు యొుక్క కుమారత్వము దైవత్వాన్ని తప్పక సూచించుచున్నది. ఆయన దేవుని అద్వితీయ కుమారుడనుటలో ఈ భావము ఇమిడి యున్నది (యోహాను 3:16,18). దేవుని కుమారుడుగా ఆయన తీర్పు తీర్చునని చెప్పబడి యున్నది : "తండ్రిని ఘనపరచునట్లుగా అందరును కుమారుని ఘన పరచవలెనని తీర్పుతీర్చుటకు సర్వాధికారమును కుమారునికి అప్పగించి యున్నాడు" అని యోహాను 5:22లో యేసు పలికెను. తండ్రివలెనే ఆయన జీవముగలవాడు, తన కిష్టమువచ్చిన వారిని బ్రతికించగలడు అని 21వ వచనము చెప్పుచున్నది. అంతేకాదు, ఆయన నిత్యజీవము నిచ్చుననికూడా యోహాను 10:10 బోధించు చున్నది. అందరు తండ్రివలెనే కుమారుని ఘన పరచవలెనని తండ్రి కోరుచున్నాడు.

**ఆయన నిత్యుడు :** క్రీస్తు నిత్యము నుండి యున్నాడు, నిత్యము ఉండువాడు. ఆయన యోహాను, అబ్రాహాముల కంటె ముందు నుండియే గాక, ఈలోక సృష్టింపబడకముందు నుండి, నిజానికి నిత్యము నుండి యున్నవాడు. ఆయన నిత్యుడు. ఈ సంగతులను బైబిలు నుండి కనుగొందము, యేసుక్రీస్తు యోహానుకంటె ముందున్నవాడని బాప్తిస్మమిచ్చు యోహానే సాక్ష్యమిచ్చెను: "నా వెనుక వచ్చువాడు నాకంటె ప్రముఖుడు గనుక ఆయన నాకంటె మందటివాడని" అతడు పలికెను (యోహాను 1:15). యోహాను 8:58లో "యేసు-అబ్రాహాము పుట్టక మునుపే నేను ఉన్నాని మీతో నిశ్చయ ముగా చెప్పుచున్నాననెను." జగత్పునాది వేయబడకముందే క్రీస్తు ఉండెనని యోహాను 17:5,24 వచనములు తెలియజేయుచున్నవి. ఆయన పురాతన కాలము నుండి శాశ్వతకాలము వరకు యుండువాడని మీకా 5:2లో వ్రాయ బడి యున్నది. ఆయన నిత్యము ఉండు వాడు గనుక

ఆయన ఉండుననువాడు. భావిలో ఆయన యెల్లప్పుడు ఉండు వాడు. "ప్రభువా, నీవు ఆదియందు భూమికి పునాది వేసితివి. ఆకాశములు కూడ నీచేతిపనులే. అవి నశించును గాని నీవు నిలిచి యుందువు" అని హెబ్రీ 1:11లో వ్రాయబడి యున్నది. "ఏలయనగా మనకు శిశువు పుట్టెను, మనకు కుమారుడు అనుగ్రహింప బడెను. ఆయన భుజముమీద రాజ్య భారము ఉండును. ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, నిత్యుడగు తండ్రి సమాధాన కర్తయగు అధిపతియని అతనికి పేరు పెట్టబడును" అని క్రీస్తును గూర్చి ప్రవక్తయైన యెషయా ప్రవచించెను (యెషయా 9:6).

సర్వజ్ఞాని : యేసుక్రీస్తు సర్వాంతర్యామి, సర్వజ్ఞానియై యున్నాడు. ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని ఆయన తన శిష్యులకు హామీయిచ్చెను (మత్తయి 28:20). అంతేకాదు, ఇద్దరు ముగ్గురు ఆయన నామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ వారి మధ్యన ఉందునని ఆయన వాగ్దానము చేసెను (మత్తయి 18:20). యేసుక్రీస్తు సర్వజ్ఞాని. ఆయన అన్నింటిని యెరిగి నవాడు. సమస్తమును ఆయన ఎరిగిన వాడనియు, ఎవడును ఆయనకు ప్రశ్న వేయ నగత్యము లేదనియు, అందు వలన ఆయన దేవుని నుండి బయలు దేరి వచ్చినవాడని వారు నమ్ముచున్నా రనియు ఆయన శిష్యులు ఆయనను గూర్చి సాక్ష్యము పలికిరి (యోహాను 16:30). ప్రభువా, నీవు సమస్తమును ఎరిగినవాడవు. నిన్ను ప్రేమించు చున్నానని నీవే యెరుగుదువు అని పేతురు ఆయన యెదుట ఒప్పుకొనెను (యోహాను 21:17). యేసుక్రీస్తు అందరిని యెరిగినవాడు. ఆయన మనుష్యుని ఆంతర్యము నెరిగినవాడు గనుక యెవడును మనుష్యుని గూర్చి ఆయనకు సాక్ష్యమియ్యనక్కరలేదు (యోహాను 2:24,25). నతనయేలు అంజూరపు చెట్టు క్రింద ఉన్నపుడే అతని గూర్చి ఆయన యెరుగును (యోహాను 1:48). సమరయ స్త్రీ యొక్క చరిత్ర నంతటిని ఆయన యెరిగి యుండెను. మనుష్యుల

హృదయాలోచనలు ఆయన యెరిగి యుండెను. ఆయనను అప్పగించు వానిని గూర్చి ఆయన యెరిగి యుండెను. "సమస్త బుద్ధిజ్ఞానముల సర్వ సంపదలు ఆయన యందే గుప్తములై యున్నవి" (కొలస్స 2:3).

ఆయన ఈలోకమందుండగా తన శక్తిని తనకుగా తాను పరిమితి చేసుకొనెను. ఉదాహరణకు : ఆయన రెండవ రాకడ సమయమును గూర్చి ఆయన తన శక్తిని యిష్ట పూర్వకముగా పరిమితి చేసికొనెను. "ఆదినమును గూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి తప్ప ఏ మనుష్యుడైనను, పరలోక మందలి దూతలైనను, కుమారుడైనను ఎరుగరు" అని ఆయన మార్కు 13:32లో పలికెను. అయితే ఆయన ఇప్పుడు పరలోకమందున్న తన తండ్రి యొద్దకు ఎత్తబడెను. తండ్రి కుడి పార్శ్వమున ఆయన ఆసీనుడై యున్నాడు. గనుక ఆయన తెలిసికొన వలసిన ప్రతి సంగతిని తెలిసికొనును. ఆయన సర్వజ్ఞాని.

సృష్టికర్త : యేసుక్రీస్తు సర్వశక్తిమంతుడు. సమస్తమును ఆయన తన వాక్‌శక్తి వలన చలింపజేయుచున్నాడు. సమస్తమును ఆయన చేసెను. సమస్త మును ఆయనే చేసెను. సమస్తమును ఆయన వాక్‌శక్తి వలన చేయబడెను. అందువలన "ప్రపంచములు దేవుని వాక్యమువలన నిర్మాణమైనవనియు, అందునుబట్టి దృశ్యమైనది కనబడెడు పదార్థములచే నిర్మింపబడలేదనియు విశ్వాసముచేత గ్రహించు కొను చున్నాము" (హెబ్రీ 11:3). యేసుక్రీస్తు "దేవుని మహిమ యొక్క తేజస్సును ఆయన తత్వము యొక్క మూర్తిమంత మునై యుండి తన మహాత్త్మగల మాట చేత సమస్తమును నిర్వహించుచు... ఉన్నత లోకమందు మహోమహుడగు దేవుని కుడిపార్శ్వమును కూర్చుండెను" అని హెబ్రీ 1:3,4లో వ్రాయబడి యున్నది. యేసుక్రీస్తు సర్వశక్తి మంతుడు. అందువలన ఇహమందును పరిమందును నాకు సర్వాధికార మీయబడియున్నదని ప్రకటించెను (మత్తయి 38:18). ఆయన సమస్తమును సృజించిన సృష్టికర్త.

సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్న దేదియు ఆయన లేకుండ కలుగలేదు (యోహాను 1:3).

యేసుక్రీస్తు మార్పులేనివాడు. ఆయన యుగ యుగములు ఒకేరీతిగ యుండును. "యేసుక్రీస్తు నిన్న నేడు ఒక్కటే రీతిగా ఉన్నాడు; అవును యుగ యుగములకును ఒక్కటే రీతిగా ఉండును" (హెబ్రీ 13:8). పాత నిబంధనలో ఆయన యెహోవా దేవుడుగా బయలుపరచుకొనెను. క్రొత్త నిబంధనలో ఆయన యేసుక్రీస్తాయెను. అవును, యేసుక్రీస్తులో మార్పులేదు, మార్పురాదు.

దేవుడే ఈ లోకమునకు వచ్చి పాపులైన మనుష్యులను రక్షింప వెదకెను. నీవు, నేను కూడ పాపములో పడి నశించు చుండగా యేసుక్రీస్తు మనలను వెదకుచు వచ్చెను. ఆయన మన పాపముల నిమిత్తము సిలువపై బలి ఆయెను. ఆయన చిందించిన రక్తము ద్వారా మనకు విమోచనము లభించు చున్నది. దేవుడైన యేసుక్రీస్తు యిచ్చు రక్షణను మనము పొందవలె నంటే ఆయన ఆజ్ఞలకు మనము లోబడ వలసియున్నది. ఆయన ఆజ్ఞలు భారమైనవికావు. యేసు ఇట్లను చున్నాడు: "నేను ఆయనననని (అనగా దేవుడనని లేక దేవుని కుమారుడనని) మీరు నమ్మని యెడల మీరు మీ పాపములోనే మరణింతురు" (యెహాను 8:24). మరల మీరు మారుమనస్సు పొందనియెడల మీ పాపములలోనే మరణింతురని ఆయన చెప్పెను (లూకా 13:5). అటు తరువాత యేసుక్రీస్తు దేవుని కుమారుడని మనుష్యుల యెదుట మన విశ్వాసమును ఒప్పుకొని (మత్తయి 10: 32). మన పాప క్షమాపణ నిమిత్తము నీటిలో ముంచడము పొంద వలెనని ఆయన కోరుచున్నాడు (అపొ. కా. 2:38).

నీవు యేసుప్రభువు నందు విశ్వసించుచున్నావా? అయితే తడువు చేయుట ఎందుకు లేచి ఆయన నామమును బట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసుకో (అపొ.కా. 22:16). పరిశుద్ధ జీవితమును జీవించుటకు దేవుడు నీకు సహాయము చేయును గాక!

# మన ప్రభువగు యెహోవా అద్వితీయుడైన దేవుడు

## (The Lord our God is one)

ఈ పాఠములో తండ్రియైన దేవుడు, యేసుక్రీస్తు, పరిశుద్ధాత్ముల యొక్క సంబంధమును మనముచూచు కొందుము. వీరు ముగ్గురు మూడు దేవుండ్లని మొదట్లో అనుకొనవచ్చును. అంటే క్రైస్తవ్యములో బహుళ దేవుళ్ళు న్నట్టుగును. అది అలాగంటే ఈ ముగ్గురు ఒకే దేవుని యొక్క వేర్వేరు ప్రత్యక్షతలు అని కొందరు తలంచ వచ్చును. ఇంకొక మాటలో ఉన్న దేవుడొక్కడే గాని వేర్వేరు సమయాల్లో ఆయన తండ్రియైన దేవుడని, కుమారు డైన యేసు అని, పరిశుద్ధాత్మ దేవుడని చెప్పబడినట్లు తలుస్తారు. ఈలాగు తలంచుటలో ముగ్గురు దేవుండ్లను గూర్చిన సందిగ్ధము తొలగును గాని దీనిని బైబిలు చెప్పు దానితో సమన్వయించుట దుర్లభమగును.

దైవత్వాన్ని గూర్చిన బోధ గ్రహించుట కష్టము. మనం దైవత్వాన్ని సంపూర్తిగ గ్రహించుకోగలమని నేనను కొనుట లేదు. యిది మనకు ఆశ్చర్య ము కాదు. మానవులు దేవుని గూర్చి గ్రహించుకోలేని అనేక సంగతులున్నవి. ఉదాహరణకు నిత్యత్వాన్ని గూర్చి మానవులు గ్రహించుకోలేరు. ఏలయనగా ఈ లోకంలో యున్న ప్రతి దానికి ఒక ఆరంభమున్నది. అయితే నిర్వచించవలసివస్తే నిత్యత్వానికి ఆరంభము లేదు, అంతము కూడా లేదు. దీనిని గ్రహించుకొనుటకు మనం కొన్ని ఉదాహరణలు ఇయ్యవచ్చును గాని అవి మనలను సంతృప్తిపరచవు. మనము దేవుని పూర్తిగా అర్థం చేసు కొని ఆయనను సంపూర్తిగా గ్రహించు కోగలిగితే ఇక ఆయన దేవుడే కాదు. మనం దేవుని పూర్తిగా గ్రహించుకొన్నా మనుకుంటే ఆయనను ఒక స్వరూపముగా చిత్రీకరించు కొంటాము. అటువంటప్పుడు ఆయన దేవుడు కాజాలదు. ఎవరినైనా లేక దేనినైనా మానవుని కంటే అధికుడై యుండి యున్నట్లయితే దానిని లేక వానిని మనం ఆరాధించ రాదు.

## ఈ చిక్కుముడి పరిష్కరించు ప్రయత్నములు

దైవత్వాన్ని గ్రహించుకొనుటలో యున్న చిక్కుముడులను పరిష్కరించుటకు మానవుడు పలు సిద్ధాంతాలను ప్రవేశపెట్టాడు. వాటిలో కొన్ని ప్రాముఖ్యమైన వాటిని ఇప్పుడు గమనించుము.

యేసుయొక్క దైవత్వాన్ని తిరిగి నిర్వహించుట ఒక పరిష్కారమై యున్నది. ఈ సిద్ధాంత ప్రకారము యేసు దేవుడే కాదు. ఆయన గర్భమందు ఉద్భవించినప్పుడు గాని, జన్మించినప్పుడు గాని ఆయన దేవుడే కాదు. గాని తదుపరి దేవుడాయనను స్వీకరించి దేవుని స్థానానికి హెచ్చించారు. దేవుడు యేసు ద్వారా బలముగా పనిచేయుచుండినందున ఆయనను దేవుడుగా మనము ఉచ్చరించవచ్చును. యిది దేవునికిని యేసు యొక్క దైవత్వానికి మధ్యయున్న ఒత్తిడిని పరిష్కరించును. అయితే దేవునితో సమానుడని బోధించే లేఖనాలకు యిది భిన్నముగా యున్నది. యేసు ఈ లోక మునకు రాకముందును, వచ్చిన తరువాతను కూడా దేవుడే అయ్యుండెను.

మరింకొక కోణం యేమంటే, వాటిని ఇంతకు ముందే మనం చూచాం. అది దేవుడే భిన్నమైన పాత్రలు వహించుచున్నాడనునది. ఒక సమయంలో దేవుడు తన తండ్రిగాను మరొక సమయంలో కుమారునిగాను, ఇంకొక సమయంలో పరిశుద్ధాత్మగాను ఆయన ఆయా పాత్రలలో మనకు కనబడు చున్నారు. గనుక దేవుడు నిజానికి ముగ్గురు మూర్తులు కారు గాని ఆయన ఒక్కడే అయ్యుండి ఈ మూడు పాత్రలను వహించుచున్నాడు.

ఈ దృక్పథము మన దేవుడు ఒక్కడే గాని, ముగ్గురు వేర్వేరు వ్యక్తులుగ చిత్రీకరించుచున్న అనేక లేఖనాలను అది నిర్లక్ష్యము చేయుచున్నది. యేసు బాప్తిస్మము పొందినప్పుడు దేవుడు పరము నుండి మాట్లాడారు. పరిశుద్ధాత్ముడు పావురము ఆకారమున ఆయనపై దిగెను (లూకా 3:21,22). యేసు ఈ లోకమందున్నప్పుడు

ఎవరిని ప్రార్థించారు? యేసు తనకు తానే ప్రార్థన చేసారని చెప్పుట బుద్ధిహీనత యే. దేవుడు ఒక పిండము వలె మరియ గర్భమందున్నప్పుడు ఆయన ఈ విశ్వాన్ని ఎట్లు కంట్రోలు చేసి దానిని సంరక్షించారు? యేసు ఈ లోకంలో యున్నప్పుడు పరిమితి జ్ఞానం కలిగి యుండెను (మార్కు 13:32). దేవుని యొక్క జ్ఞానాన్ని ఎట్లు మనం అదుపు చేయగలం? తండ్రి, కుమారుడు పరిశుద్ధాత్మయు ఒక్కడే అయితే దేవుడు యేసు యొక్క జ్ఞానం ఎట్లు పరిమితి చేయ బడింది?

ఈ లోకంలో యున్న మరియొక పరిష్కారమార్గ వేమంటే తండ్రి కుమారుల సంబంధమును పునర్నివచించుటయే. యేసును నిత్యత్వము గలవానిగా గాక ఆయన ఒక సృష్టింపబడిన వ్యక్తియని, అన్నిటికంటే ముందు సృజింపబడిన వాడని చెప్పుట, ఆయన అందరికంటే ఉత్కృష్టుడైనను సృష్టింపబడిన వాడు గనుక, దేవుని కంటే ఉన్నతుడు కాదు. ఈ అభిప్రాయమునకు ఊతమిచ్చు కొన్ని వచనములు క్రొత్త నిబంధనలో యున్నవి. ఉదాహరణకు యోహాను 14:28లో తండ్రి నా కంటే గొప్ప వాడని యేసు బోధించారు. మార్కు 10:18లోను, లూకా 18:19లోను "నేను సత్పురుషుడనని యేల చెప్పు చున్నావు? దేవుడొక్కడే సత్పురుషుడు తప్ప ఎవడును సత్పురుషుడు కాడని" యేసు చెప్పారు. అయితే మిగతా అభిప్రాయముల వలె ఈ దృక్పథము కూడ యేసు యొక్క సర్వ శక్తిని, జ్ఞానమును నిర్లక్ష్యము చేయును. యేసుప్రభువు ఇష్టపూర్వకంగా దైవత్వాన్ని వీడి మానవత్వాన్ని ధరించుకొన్నారని ఫిలిప్పీ 2:5-11 చెప్పుచున్నది. గనుక ఆయన భూమి మీద నరావతారియై యున్నప్పుడు తండ్రికి ఖచ్చితముగా లోబడెను.

## దేవుడొక్కడే

దేవుడొక్కడే యని బైబిలు అంతటా బోధించుచున్నది. యూదులు ద్వితీ 6:4ను అనుదినము వల్లించేవారు. "ఓ ఇశ్రాయేలు వినుము; మన దేవుడైన యెహోవా

అద్వితీయుడైనా యెహోవా", ఈ లేఖనమును మార్కు 12:29లో యేసు ఎత్తిచూపించినారు. "నేను తప్ప వేరొక దేవుడు నీకుండ కూడదు" అని పది ఆజ్ఞలలో మొదటి ఆజ్ఞ చెప్పుచున్నది. విగ్రహారాధనకు వ్యతిరేకముగా యెషయా పలుమార్లు వ్రాసాడు. "నేను మొదటి వాడను కడపటివాడను, నేను తప్ప ఏ దేవుడు లేడు" (యెషయా 44:6).దాని తరువాతి అధ్యాయములో అట్టి వాస్తవమే మరల చెప్పబడినది. "నేను యెహోవాను మరి ఏ దేవుడునులేడు, నేను తప్ప ఏ దేవుడును లేడు" (యెషయా 45:5). దానికి సమానాంతర మాటలను పౌలు కూడా చెప్పాడు. "ఒక్కడే దేవుడు తప్ప వేరొక దేవుడు లేనియు ఎరుగుదుము (1 కొరింథీ 8:4). దయ్యములు కూడా ఒకే దేవుని యందు నమ్మకముంచు నని యాకోబు 2:19ని బట్టి మనము గ్రహించుకొనగలము.

ముగ్గురు ఒక్కటే అయ్యి ఎట్లుం డగలరు? మానవులుగా యిది మనకు సమస్యగానే యుంటాది. మూడు భౌతిక పధార్ధములు ఒకే పదార్ధముగా మిళితమయ్యి వాటి యొక్క వేర్వేరు లక్షణములను కలిగియుండుట మనం ఊహించలేము. తరువాతి పాఠంలో దేవుడు ఒక్కరే అనే భావాన్ని మరింత లోతుగా ధ్యానించుదాం. మరియు కొన్ని తారతమ్యములను చూచుకొని ఈ క్లిష్టమైన అంశమును మరికొంత అర్ధము చేసికొందము.

– జెర్రీ బేట్స్


మీరు సత్యవాక్కు సాలు చందాకట్టారా? లేని యెడల ఇప్పుడే రూ.50/-లు ఎమ్.ఒ. చేసి మీ సభ్యత్వమును కొనసాగించు కొనండి.

సత్యవాణి

**7-9-35, సాంబమూర్తి వీధి, కాకినాడ - 533 004.**

# "చిరకాలము యెహోవా మందిరములో నేను నివాసము చేసెదను"

## ( I Will dwell in the house of the Lord for ever )

ఇశ్రాయేలీయుల మధుర గాయకుడుగు రాజైన దావీదు, 3000 సం॥ల క్రిందట ఇశ్రాయేలును 40 సం॥ పాలించెను. దావీదు అనగా ప్రియమైన వాడు అని అర్థము. అతడు బెత్లేహేమీ యుడైన యెష్షయి యొక్క ఎనిమిదవ కుమారుడు. దేవునికి యిష్టానుసారుడైన మనుష్యుడు. అతడు బహుశూరుడు ను రూపసియై యుండి తన తండ్రి గొఱ్ఱెలను మేపుచుండెను. దావీదు మహాశూరుడైన గొల్యాతును వడిసెల తోను, రాతితోను కొట్టి చంపి ఇశ్రాయే లీయులకు జయము కలుగజేసెను (1 సమూయేలు 17).

రాజైన దావీదు యొక్క జీవితము మరియు పాలన మనకు పరిశుద్ధ గ్రంథములో 1 సమూయేలు, 2 సమూయేలు, 1 రాజులు, 2 దినవృత్తాంతములు నందు మనము చూడగలము. అతడు ప్రేమ కలిగిన వ్యక్తి. రాజైన సౌలు నుండి తప్పించు కొనిపోయిన కాలమందు అతని తల్లి దండ్రుల యొక్క సంరక్షణ చూచుకొనెను (1 సమూయేలు 22:3). అతడు ప్రేమించే భర్తగా నుండెను (2 సమూయేలు 12:15-23). అతని కుమారుడైన అబ్షాలోము కొరకు ఎలుగెత్తి ఏడ్చెను (2 సమూయేలు 13:31, 14:1, 18:33). ఒక మంచి తండ్రిగా గొప్పవాడైన సొలోమోనుకు సలహాదారుడై యుండెను.

**దావీదు యొక్క ఆసక్తి :**

రాజైన దావీదు యొక్క మంచి లక్షణం ఏమిటంటే అతడు ప్రతి విషయములోను దేవునికి కృతజ్ఞత కలిగి యుండెను. కీర్తనల గ్రంథము దావీదు రచించిన స్తోత్రగీతములు. దేవుని మందిరములో నివసించుటకు అపారమైన ఆశక్తి కలిగియుండెను. దేవుని యొక్క ఆలయం అనగా ప్రత్యక్ష గుడారము లేదా మందిరము. దేవుడు మోషేకు యిలాగు ఆజ్ఞాపించెను.

"నేను వారిలో నివసించునట్లు వారు నాకు పరిశుద్ధ స్థలమును నిర్మింప వలెను" (నిర్గమ 25:8).

**మందిరము ప్రాముఖ్యత :**

దేవుడు ఆ మందిరము నిర్మింప బడుటకు కావలసిన అన్ని వివరములు వారికి యిచ్చెను. ఆ మందిరము వారితో కూడ అరణ్య మార్గమంతటిలో ఉండెను. "ఇశ్రాయేలీయులు కానాను దేశము స్వాధీనపరచుకొనిన తరువాత వారందరు షిలోహునకు కూడి వచ్చి అక్కడ ప్రత్యక్ష గుడారము వేసిరి" (యెహొషువా 18:1). ప్రవక్తయైన సమూయేలు యొక్క కాలము వరకు అక్కడే ఉండెను (క్రీ.పూ.50-500 సం॥) ఇశ్రాయేలీయులకును ఫిలిష్తీయు లకు జరిగిన యుద్ధకాలమందు దేవుని యొక్క నిబంధన మందసము గుడారమునకు తీసుకొని రాబడినది (1 సమూయేలు 4:3,4). యెహోవా మందసము ఏడు నెలలు ఫిలిష్తీయుల దేశము అష్టోదు నందు ఉండెను. "అంతట కిర్యత్యారీము వారు వచ్చి యెహోవా మందసము తీసుకొనిపోయి కొండయందుండే అబీనాదాబు ఇంట చేర్చెను (1 సమూయేలు 7:12). దావీదు యెహోవా మందసమును తీసి కొనివచ్చి గుడారము మధ్యను దాని కొరకు ఏర్పరచిన స్థలమున నుంచగా, దావీదు దహన బలులను సమాధాన బలులను యెహోవా సన్నిధిని అర్పించెను (2 సమూయేలు 6:17).

రాజైన సొలోమోను యెరూష లేములో దేవుని యొక్క గొప్ప ఆలయమును నిర్మించినంత వరకు అది అక్కడే ఉన్నది. దేవుని ఆలయం రాజైన సొలొమోను నిర్మించినప్పటికి దానికి అవసరమైన బంగారం, వెండి మొదలగువాటిని మరియు నమూనాను దావీదు సమకూర్చెను. మరియు దావీదు యిలా చెప్పెను "మరియు నా దేవుని మందిరము మీద నాకు కలిగి యున్న మక్కువచేత నేను ఆ ప్రతిష్ఠితమైన మందిరము నిమిత్తము సంపాదించి యుంచిన వస్తువులు గాక, నా స్వంతమైన బంగారమును వెండిని నా దేవుని

మందిరము నిమిత్తము నేనిచ్చెదను" (1 దినవృత్తాంత 29:3).

కీర్తనకారుడు ఈ విధంగా పాడెను. "యెహోవా యొద్ద ఒక్క వరము అడిగితిని దానిని నేను వెదకు చున్నాను. యెహోవా ప్రసన్నతను చూచుటకును ఆయన ఆలయములో ధ్యానించుటకును నా జీవితకాల మంత యు నేను యెహోవా మందిరములో నివసింప గోరుచున్నాను" (కీర్తనలు 27: 4). "యెహోవా, నీ నివాసమందిరము ను నీ తేజోమహిమ నిలుచు స్థలమును నేను ప్రేమించుచున్నాను" (కీర్తను 26: 8). "దుప్పి నీటివాగుల కొరకు ఆశ పడునట్లు దేవా, నీ కొరకు నా ప్రాణము ఆశపడుచున్నది (కీర్తన 42:1).

**తృష్ణ గల దావీదు :**

రాజైన దావీదు వేకువనే దేవుని ఉనికిని కోరుకున్నాడు, "దేవా, నా దేవుడవు నీవే, వేకువనే నిన్ను వెదుకు దును. నీళ్ళు లేక యుండియున్న దేశ మందు నా ప్రాణము నీ కొరకు తృష్ణ గొనియున్నది" (కీర్తనలు 63:1,2). "సాయంకాలమున, ఉదయమున, మధ్యాహ్నమున నేను ధ్యానించుచు మొర్రపెట్టుకొందును" (కీర్తన 55:17). "అయినను పగటివేళ యెహోవా తన కృప కలుగ నాజ్ఞాపించును. రాత్రివేళ ఆయనను గూర్చిన కీర్తనయు నా జీవ దాతయైన దేవుని గూర్చిన ప్రార్థనయు నాకు తోడుగా ఉండును" (కీర్తనలు 42:8). "నీ యింటిని గూర్చిన ఆసక్తి నన్ను భక్షించియున్నది. నన్ను నిందించి న వారి నిందలు నామీద పడి యున్నవి" (కీర్తనలు 69:9).

దావీదు దేవుని ఆయలములో నివసించుటకు గొప్ప ఆసక్తి కలిగి యుండెడివాడు "యెహోవా మందిర మునకు వెళ్లుదమని జనులు నాతో అనినప్పుడు నేను సంతోషించితిని" (కీర్తన 122:1). యెహోవా, నీ నివాసములు ఎంత రమ్యములు. యెహోవా మందిరావరణములను చూడవలెనని నా ప్రాణము ఎంతో ఆశపడుచున్నది. అది సొమ్మసిల్లు చున్నది. జీవము గల దేవుని దర్శించు టకు నా హృదయమును, నా శరీర

మును ఆనందముతో కేకలు వేయు చున్నవి. నీ బలిపీఠము నొద్దనే పిచ్చుకలకు నివాసము దొరికెను. పిల్లలు పెట్టుటకు వానకోవెలకు గూటి స్థలము దొరికెను. నీ మందిరము నందు నివసించు వారు ధన్యులు. వారు నిత్యము నిన్ను స్తుతించుదురు. నీ వలన బలము నొందు మనుష్యులు ధన్యులు యాత్రచేయు మార్గములు వారికి అతిప్రియములు. వారు బాకా లోయులోబడి వెళ్లుచు దానిని జలమయము ముగా చేయుదురు. తొలకరి వాన దానిని దీవెనలతో కప్పును. వారు నానాటికి బలాభివృద్ధి నొందుచు ప్రయాణము చేయుదురు. వారిలో ప్రతి వాడును సీయోనులో దేవుని సన్నిధిని కనబడును. దేవా, మాకేడెమా దృష్టిం చుము. నీవు అభిషేకించినవాని ముఖమును లక్షింపుము. నీ ఆవరణ ములో ఒక దినము గడుపుట వెయ్యి దినముల కంటె శ్రేష్ఠము. భక్తిహీనుల గుడారములో నివసించుట కంటె నా దేవుని మందరి ద్వారము నొద్ద నుండుట నా కిష్టము" (కీర్తనలు 84:1-10)

**ప్రతిష్ఠించుకొనిన జీవితము :**

ప్రవక్తయైన సమూయేలు తల్లియైన హన్నా అతడు పుట్టకమునుపే వాడు బ్రదుకు దినములన్నిటను యెహోవాకు ప్రతిష్ఠించెను (1 సమూయేలు 1:11,28). లూకా సువార్తలో కొంతమంది ప్రవక్తలను, భక్తిగల స్త్రీలను మనము చూడగలము. అన్నా, మిరియాము, దెబోరా, దొర్కా మొదలగు వారు.

"మరియు ఆషేరు గోత్రికురాలును పనూయేలు కుమార్తెయునైన అన్న అను ఒక ప్రవక్తి యుండెను. ఆమె కన్యాత్వము మొదలు ఏడేండ్లు పెనిమిటితో సంసారము చేసి బహు కాలము గడిచినదై, యెనుబది నాలుగు సవంత్సరములు విధవరాలై యుండి దేవాలయము విడువక ఉపవాస ప్రార్ధనలతో రేయింబగళ్ళు సేవ చేయు చుండెను" (లూకా 2:36,37).

భక్తిపరురాలైన ప్రవక్త్రియగు అన్నా కూడా దావీదువలె దేవుని మందిరములో నివసించుటకు అపారమైన ఆశక్తి కలిగియుండెను. దావీదు వలె అన్నా కూడా దేవుని మందిరములో నివసించుటకు ఇష్ట పడెను. 1) ఆమె ఉపవాసముతో దేవునికి సేవచేసెను. ఆమె ఏరకమైన సేవచేసేదో ఖచ్చితముగా వ్రాయబడ లేదు గాని ఆమెచేసిన పని చాలా ప్రేమ పూర్వకముగా చేసెడిది అని సూచించ బడియున్నది. అది చాలా ఘనతగా ఎంచబడినది. సంఘపరిచారకురాలగు ఫిబే (రోమా 16:1,2). యవొదియను, సుంటుకేసు వలె దేవుని మందిరములో సేవ చేయుచుండెను. 2) ఉపవాసము 3) ప్రార్ధనతో రేయింబగళ్ళు సేవ చేయు చుండెను. 4) ఆమె ప్రభువుకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచుండెను.

"నీ మందిరమందు నివసించు వారు ధన్యులు. వారు నిత్యము నిన్ను స్తుతించుదురు (కీర్తనలు 84:4). 5) ఆమె విమోచన కొరకు కనిపెట్టుచున్న వారందిరితో ఆయనను గూర్చి మాట్లాడుచుండెను. ప్రతి తొలిచూలు మగపిల్ల ప్రభువుకు ప్రతిష్ఠ చేయబడ వలెనని ధర్మశాస్త్రమందు వ్రాయబడి నట్లు తల్లిదండ్రులు శిశువైన యేసును దేవాలయములోనికి తీసికొని వెళ్లిరి (లూకా 2:23). అప్పుడు అన్నా శిశు వైన యేసును చూచి యితడే మన రక్షకుడని ఆయన కొరకు కనిపెట్టు చున్న వారందరితో చెప్పెను.

ప్రవక్త్రి ఆమె జీవితం అంతా దేవుని సేవకు అంకితం చేసెను. ఆమె బ్రదుకు దినములన్నియు దేవుని మందిరములో నివసించినది. మన మందరము కూడా దేవుని మందిరములో నివసించుటకు అపారమైన ఆసక్తి గలవారిగా ఉండ వలెను.

సజీవుడైన దేవుని సంఘములో మనము బ్రదుకు దినములన్నియు దేవుని సేవచేయుచు, ప్రార్ధనలతో విమోచకుని ప్రకటించుచు జీవించ వలెను.

మనము ఎల్లప్పుడు దేవుని మందిరములో నివాసము చేయుటకు ప్రయత్నము చేసెదము గాక! (కీర్తనలు 23:6)

- కబితా గూటం

# అతి శ్రేష్ఠమైన నామము

## (The Greatest Name)

ప్రకటన 19:11-16లో యేసు నమ్మకమైనవాడును, సత్యవంతుడును, సత్యమును బట్టి విమర్శచేయువాడును, రాజులకు రాజును అని పిలువబడెను. శృంగారమను దేవాలయము ద్వారము దగ్గర పుట్టినది మొదలుకొని కుంటివాడైన మనుష్యుని ఏ నామమును బట్టి స్వస్థపరచాడో యని అడుగగా, పేతురు "నజరేయుడైన యేసుక్రీస్తు నామము ననే వీడు స్వస్థత పొంది మీ యెదుట నిలుచుచున్నాడు. మరి ఎవని వలనను రక్షణ కలుగదు, ఈ నామముననే మనము రక్షణ పొందవలెనుగాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను" (అపొ.కా. 4:10-12)

ఫిలిప్పయిలోని సంఘమునకు పౌలు యేసును గూర్చి వ్రాయుచు, ఇట్లు చెప్పాడు : "అందుచేతను పరలోకమందున్నవారిలోగాని, భూమిమీద ఉన్నవారిలో గాని, భూమిక్రింద ఉన్నవారిలో గాని ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను" (ఫిలిప్పీ 2:9-11).

రోమా 14:11-12లో "నాతోడు ప్రతి మోకాలును నాయెదుట వంగును, ప్రతి నాలుకయు దేవుని స్తుతించును అని ప్రభువు చెప్పుచున్నాడు". దీని భావం యేమంటే మనందరము ఆయన నామము యెదుట వంగే బాధ్యత కలిగి యున్నాము. ఆ పని చేయుటకు తీర్పు వరకు మనం కనిపెడితే అది చాల ఆలస్య మగును.

తమ దైనందిన జీవితములోను, వార్తా పత్రికలలోను ఈ మధ్య ఎక్కువ వక్రభాషను క్రైస్తవులు ఎదుర్కొనుచున్నారు. దేవుని నామమును చులకనగా ఉచ్ఛరించ కూడదు. ఎవడును తన జ్యేష్ఠ త్వమును చులకనగా ఎంచరాదు. (హెబ్రీ 12:16) "నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా ఉచ్ఛరించకూడదు. యెహోవా తన నామమును వ్యర్థముగా ఉచ్ఛరించు వానిని నిర్దోషిగా ఎంచడు" (ద్వితి 5:11).

యెహోవా నామమును వ్యర్థముగా ఉచ్ఛరించువాడు శిక్షింపబడును. దేవుడు తన ప్రజలను శిక్షకు గురిచేయుచు యుండును. ఆయన ఇశ్రాయేలీయులు అరణ్యములో తిరుగులాడునట్లు ఆయన వారిని సరిచేసారు (సంఖ్య 14:29). తదుపరి వారు బబులోను బానిసత్వమునకు 70 సంవత్సరములు గురిచేయబడ్డారు. వారి విగ్రహారాధన వలన వారట్లు శిక్షింపబడ్డారు (యెహెజ్కేలు 20:35-38, 22:1-22, యిర్మియా 52:12), దేవుని యెడల వారు కనుబరచిన భక్తి హీనతను బట్టియు ఆయన నామమును గూర్చి భీతి లేకపోయినందునను వారు శిక్షించబడ్డారు. తమ పూర్వీకులు ఆయన నామమును ఉచ్ఛరించుటకు నయితము భయపడేవారు. వీరైతే అట్టి దైవభీతి నుండి దూరముగ కొట్టుకొని పోయారు.

నేటి ఆధునిక సమాజము కూడ దైవ భయమునుండి బొత్తిగా తొలగి పోయారు. ఒట్టు పెనుకొనడం, బూతులాడడం అలవాటైపోయినది. అయితే దేవుని మార్గమువైపు మనము మరలాలంటే మూడు సంగతులను మనం గౌరవించాలి. భక్తిని కలిగియుండాలి.

**1. మనము ఆయన నామము యెడల భక్తి కలిగియుండాలి :** ఆయన నామము పరిశుద్ధమైనది. అది ఆయన తత్వము, ఆయన వ్యక్తిత్వము పరిశుద్ధమైనది.

(1 పేతురు 1:15-16)

2. మనం ఆయన వాక్యమును గౌరవించాలి : "ఎవడు దీనుడై నలిగిన హృదయము గలవాడై నామాట విని వణకుచుండునో వానినే నేను దృష్టించుచున్నాను" (యెషయా 66:2), "ఆయన పెదవుల ఆజ్ఞను నేను విడిచి తిరుగలేదు, ఆయన నోటి మాటలను నా స్వాభిప్రాయముకంటే ఎక్కువగా ఎంచితినని" యోబు చెప్పాడు (యోబు 23:12). ఆయన వాక్యము దైవ ప్రేరితమైనది (2 తిమో 3:16). మనము బెరెయులోని వారివలె దేవుని వాక్యమును ఆశక్తితో అంగీకరించి లేఖనములను పరిశోధించాలి (అపొ.కా. 17:11)

3. మనము ఆయన సంఘమును గౌరవించాలి : యేసు ఆ సంఘమును నిర్మించారు. తన స్వరక్తముతో కొన్నారు (మత్తయి 16:18, అపొ. కా. 20:28). దాని ఏకత్వమును మనం గౌరవించాలి. (ఎఫెసీ 4:4-6, కొలస్స 1:18) దాని నమూనాను గౌరవించాలి. (2 తిమో 1:13), ఆ నమూనాను బట్టి సంఘములో ఎట్లు ప్రవేశించాలో, దానిలోయుండి ఆయనెట్లు ఆరాధించాలో, సేవ చేయాలో తెలిసికొనగలము (రోమా 6:11-17, ఎఫెసి 5:18). తన ప్రజల యెడల దేవుని సంకల్పము విశదముగా తెలియజేయబడినది. దానిని వెదకి కనుగొనడం మన బాధ్యతయై యున్నది. ఆయన నామమును గౌరవించుట కారంభించుము. ఆయన వాక్యమును, ఆయన సంఘమును గౌరవించుము. అతి శ్రేష్ఠమైన మన దేవుని నామమును గౌరవించుటకారంభించిన యెడల ఆదిమ సంఘముయొక్క పవిత్రతను పునరుద్ధరించగలము.

- బిల్‌నిక్స్



# మన ప్రార్థనలకు అభ్యంతరము కలుగజేయునవి
## (Some things that hinder our Prayers)

మనము దేవునికి ప్రార్థించినప్పుడు కొన్ని బలమైన పరిణామములు సంభవించును, దేవుడు మన ప్రార్థనలను కాంక్షించుచున్నారు. మనము ప్రార్థించునప్పుడు దేవుడు స్పందించును. ఆహా!! దీనిని గూర్చి ఆలోచించుచుము. ఈ విశ్వానికి కర్తయైన దేవుడు మన ప్రార్థనాలకించును. ఆయన భూమి మీద చలించునట్లు మనము ప్రార్థించాలని కోరుచున్నాము. అయినను కొన్ని సంగతులు మనప్రార్థనలకు అభ్యంతరము కలుగజేయును. ఇవి మన ప్రార్థనలు ప్రయోజనకరముగా యుండకుండా వనిజేయును. మన ప్రార్థనలకు అభ్యంతరము కలుగజేయు 6 సంగతులు దిగువనీయబడినవి.

1. సాతాను :దానియేలు 10:2-4, ఎఫెసీ 6:12
2. సంశయము : యాకోబు 1:6-7, మత్తయి 11:22-24
3. దురుద్దేశము : యాకోబు 4:3
4. కపటము : మత్తయి 6:5-8
5. గర్వము : లూకా 18:9-14
6. పాపము : 1 పేతురు 3:7, యోబు 42:8

మీరు ప్రార్థించునప్పుడు ఇట్టి అభ్యంతరములను తొలగించుమని ప్రార్థించుడి. మన ప్రార్థనలకు జవాబీయాలని దేవుడు కోరుకొనుచున్నారు. వాటికి అభ్యంతరము కలుగకుండును గాక!

-డేవిడ్ కాన్లీ



# మన దేవుడు దహించు అగ్నియైయున్నాడు

## (Our God - A Consuming Fire)

పూర్వ కాలమందు నానాసమయముల లోను నానావిధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను అని మనకు తెలియజేయబడినది. (హెబ్రీ 1:1-2). దేవుడు ఈ దినముల అంతమందు కుమారుడైన క్రీస్తు ద్వారా మనతో మాటలాడెనను సంగతి గుర్తించవలెను.

హెబ్రీ పత్రికలేఖకుడు కుమారుని యొక్క గొప్పతనాన్ని, శ్రేష్టతను వివరించు ఏడు సంగతులను గూర్చి తెలియజేస్తు, ఆయన ద్వారా ఇయ్యబడిన బయల్పాటు యొక్క ప్రాముఖ్యతను వక్కాణించాడు.

మొదటిగా, దేవుడు తన కుమారుని "సమస్తమునకు వారసునిగా నియమించెను" అనగా తండ్రికి కలిగినవన్నియు యేసు కూడా కలిగియుండెనని యర్థము (అపో.కా. 2:36; యోహా 17:10; 16:15), తరువాత, "ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను", అనగా కుమారుడైన క్రీస్తు ప్రపంచ నిర్మాణములో మౌనముగా యుండక సహకరిస్తు చురుకుగా పాల్గొనెనని యర్థము (గలతీ 1:15-17; యోహాను 1:3,10; 1కొరింధీ 8:6), మూడవదిగా క్రీస్తు దేవుని "మహిమ యొక్క తేజస్సునై" యున్నాడు. ఆయన తేజోమయుడైన దేవుని మహిమను పరిపూర్ణముగా ప్రత్యక్షపరచెను (యోహాను 1:18). నాల్గవదిగా ఆయన "దేవుని తత్త్వము యొక్క మూర్తిమంతమునై యున్నాడు. అందు వలననే యేసు నన్ను చూచివాడు దేవుని చూచియున్నాడని చెప్పెను (యోహా 14:9). తరువాత క్రీస్తు "తన మహాత్మ్యా గల మాట చేత సమస్తమును నిర్మించి చలింపజేయుచున్నాడు. మరియు పాపముల విషయమై శుద్ధీకరణము తానే చేసారు." తన ప్రాణము నర్పించారు. తిరిగి లేచారు గనుక ఆయన " ఉన్నత లోకమందు మహామహుడగు దేవుని కుడి పార్శ్వమున కూర్చుండెను".

ఆయన హెచ్చించబడ్డారు, సర్వాధికారము కలిగియున్నారు (ఎఫెసీ 4:10 ఫిలిప్పీ 2:9; కీర్తన 110; లూకా 22:69 మత్తయి 28:18; యోహా 19:2). క్రొత్త నిబంధన పుటలద్వారా దేవుడు మనతో ఎవరి ద్వారా మాటలాడెనో ఆయన యొక్క పరిస్థితి తత్వము యిది.

ప్రవక్తల కంటె కుమారుడు శ్రేష్టుడైనందున క్రీస్తు ద్వారా యెహోవా యిచ్చిన బయల్పాటును గూర్చి మనం

యేమి నేర్చుకో గలము? సూక్ష్మంగా యిది; "దేవదూతల ద్వారా (సీనాయిలో) పలుకబడిన వాక్యము (గలతీ 3:19; అపొ.కా. 17:53) స్థిరపరచబడినందున, ప్రతి అతిక్రమమును అవిధేయతయు న్యాయమైన ప్రతిఫలము పొంది యుండగా, ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము?" (హెబ్రీ 2:2,3). కుమారుని ద్వారా సువార్త ద్వారా అనుగ్రహింపబడిన రక్షణను నిర్లక్ష్యము చేస్తే తప్పించుకొనలేము, దానిని మనం చులకనగా చూస్తే ధర్మ శాస్త్రము విధించిన శిక్షకంటె అత్యధికమైనది మనకు ప్రాప్తించును.

తరువాత హెబ్రీపత్రిక లేఖకుడు యూదాలలోనుండి క్రైస్తవులైనవారు తిరిగి యూదా మతమునకు మరలే ప్రమాదములో యుండగా వారికి యిట్లు హెచ్చరిక చేసాడు. "ఎవడైనను మోషేధర్మ శాస్త్రమును నిరాకరించిన యెడల ఇద్దరు ముగ్గురు సాక్షుల మాట మీద కనికరిపంకుండా వాని చంపించుదురు. ఇట్లుండగా దేవని కుమారుని పాదములతో త్రొక్కి తాను పరిశుద్ధ పరచబడుటకు సాధనమైన నిబంధన రక్తమును అపవిత్రమైనదిగా ఎంచి కృపకు మూలమగు ఆత్మను తిరస్కరించినవాడు ఎంత ఎక్కువైన దండనకు పాత్రుడుగా ఎంచబడునని మీకు తోచును?"

క్రీస్తులోనుండి తొలగిపోతే ఎంత తీవ్రమైనది? మరణదండనమంత తీవ్రమైనది. "వారు భూమి మీద నుండి బుద్ధి చెప్పినవానిని నిరాకంచినప్పుడు (ఇశ్రాయేలీయులు అరణ్యములో) తప్పించుకొనకపోయిన యెడల పరలోకము నుండి బద్ధిచెప్పుచున్నవానిని విసర్జించు మనము తప్పించుకొనక పోవుట మరి నిశ్చయము గదా! (హెబ్రీ 12:25)" తొలగిపోతే మరణమే.

క్రీస్తును చూడాలంటే ప్రేమయే ప్రాముఖ్యము. అవును. భయము కాదు గాని, కృతజ్ఞతయే మనలను నమ్మకస్థులుగా యుంచవలెను (హెబ్రీ 12:28). అయితే ప్రేమ, కృతజ్ఞతలు మనలో లోపించినప్పుడు "మన దేవుడు దహించు అగ్నియైయున్నాడను" సంగతి మరచిపోరాదు (హెబ్రీ 12:29).

-రెక్స్ బేంక్స్

సత్యవాణి రేడియో కార్యక్రమములను ఇంటర్నెట్‌లో వినండి దిగువ లింకును క్లిక్ చేయండి

http/radio.truthfm.800/telugu

# సంక్షిప్త వార్తలు

2020 ఫిబ్రవరి 7,8,9 తేదీలలో కాకినాడ సత్యవాణి క్రీస్తు సంఘ ఆవరణలో బాలుర నుండి పాలకుయ్యే వరకు (Lads to Leaders) కన్వెన్షన్ ఘనముగా జరిగినది. లేడ్స్ టు లీడర్స్ (L2L) ఇండియా డైరెక్టర్ రిక్కీగూటం గారి నాయకత్వములో ఈ కార్యక్రమము ఘనముగా నిర్వహించబడినది. ఇంచుమించు 1200 మంది యువతీ యువకులు ఆంధ్రప్రదేశ్‌లోని 147 క్రీస్తు సంఘముల నుండి వచ్చి ఈ యువకుల కార్యక్రమములో ఉత్సాహముతో పాల్గొనిరి.

ఈ కార్యక్రమములో రోనీ గూటం గారితో పాటు, బ్రదర్ శ్యామ్ సుందర్ (చెన్నైయ్), కె. రాజేంద్రప్రసాద్ (కందుకూరు), గంటా అనురూప్ (పుట్రేల), కె.రాజారత్నం (విజయవాడ) , టి. నతానియేలు (రాయవరం) తదితరులు యువకులు నుద్దేశించి గొప్ప బైబిలు పాఠములనుపన్యసించిరి.

యువతీ యువకులు పలు ఆత్మీయ కార్యక్రమాలలో అనగా బైబిలు రీడింగ్, కంఠస్థవాక్యములను చెప్పుట, చిరునాటికలు, బైబిలు క్విజ్ మొదలగు వాటిలో పోటీపోటీగా పాల్గొని గొప్ప ఆత్మీయనుభూత్ని ఆనందమునుభవించిరి. పదకొండు సంవత్సరముల ప్రాయమువాడైన కె.సామ్యేలు అనునతడు 369 బైబిలు వచనములను కంఠోపాఠముగాచెప్పి మొదటి బహుమతిని కైవసము చేసికొనెను. అతనికి ఇంచుమించు 35వేల రూపాయల విలువ గల ఐ-పేడ్ (I-Pad) బహుమతిగా ఇయ్యబడెను. మరికొందరు బాలబాలికలకు 10 సైకిళ్లు బహుమతిగా ఇయ్యబడెను. అన్ని కేటగిరిలలో ప్రధమ స్థానములో వచ్చిన వారికే బహుమతులు ఇయ్యబడెను. హాజరైన వారందరికీ సత్యవాణి లోగో ముద్రించబడిన టి-షర్టులు బహుమతిగా ఇయ్యబడెను. ఉపాధ్యాయులకు, ప్రసంగీకులకు ప్రముఖ సంఘ నాయకులకు అందమైన రీతిలో ఫోటోతో ముద్రించబడిన సిరామిక్ కప్పు జ్ఞాపికగా అందజేయబడెను.

హాజరైన వారందరికీ ఉచిత భోజనం, వసతి సౌకర్యములు కల్పించబడెను. చక్కటి రుచి, శుచి గల భోజనము అన్ని వందలమందికీ సకాలమునకు తయారు చేయించుటలో స్థానిక క్రీస్తు సంఘము, సభ్యులు చురుకుగా పాల్గొనిరి.

2020 ఫిబ్రవరి 13,14,15 తేదీలలో చండీఘర్‌లో (పంజాబు) నార్త్ ఇండియా ప్రీచర్స్ ఫెలోషిప్ జరిగెను. దానిలో కాకినాడ నుండి రిక్కీగూటం గారు వెళ్ళి వాక్య పరిచర్య చేసిరి. తదుపరి అక్కడ నుండి ఆయన కలకత్తా వెళ్ళి 15వ తేదీ సాయంత్రానికి క్షేమముగా స్వగృహమునకు చేరుకొనిరి. అమెరికా నుండి వచ్చిన బెట్టీ ఘోట్ గారును చంగీగర్‌లో హాజరై బెంగళూరు చేరుకొనిరి. ఆమె రాత్రివేళ అస్వస్థనొంది బాత్‌రూమ్‌లో పడగా నుదుటి గాయములును, ఒక ప్రక్కటెముకయు విరిగి ఆసుపత్రిలో చేర్చబడి ఈ పత్రిక ముద్రించుసరికి 15 రోజులుగా అక్కడన యున్నారు. ఆమె ఆరోగ్యము కొరకు ప్రార్థించమనవి.

**RNI Regd. No. 69973/98**
**Postal Regd. No. AP/KD-02/2018-2020**

**సత్యవాణి,**
**పోస్టు బాక్స్ - 80**
**కాకినాడ - 533 001**
**ఆంధ్రప్రదేశ్.**

**ప్రచురణ తేదీ ప్రతీ నెల 9వ తేదీ**
**పోస్టు చేయు తేది ప్రతీ నెలా 15వ తేదీ**

From :
[redacted]

[redacted]

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambamurthy St., Kakinada - 533 004